క్లుప్తంగా

గజ్వేల్ ఆత్మీయ సమ్మేళనానికి తరలిన బ్రాహ్మణులు



ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న బ్రాహ్మణులు

పెద్దశంకరంపేట(మెదక్): ఉమ్మడి మెదక్ జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో గజ్వేల్‌లో నిర్వహించిన అర్చక ఆత్మీయ సమ్మేళనానికి పెద్దశంకరంపేట మండలం నుంచి ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బ్రాహ్మణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షుడు గుడి చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా ధూప దీప నైవేద్య ఆలయాల సంఖ్య పెంచడంతో పాటు ఈ పథకంలో పనిచేస్తున్న అర్చకులకు రూ.10 వేల వేతనాల పెంపు, వేదపండితులకు నెలవారి పింఛను పెంపు హర్షనీయమన్నారు. కార్యక్రమానికి తరలిన వారిలో మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కృష్ణ శర్మ, సభ్యులు రామాచారి, మహేశ్‌శర్మ, గిరిధర్ శర్మ, సంగమేశ్వర్, దత్తాత్రేయ స్వామి, వేణు స్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): ఈ నెల 18న మెదక్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు మ్యాకల జయరాములు అన్నారు. ఆదివారం శివ్వంపేటలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు కల్లూరి హరికృష్ణ, జిల్లా ప్రణాళిక సంఘం సభ్యుడు, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తాకు విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మొట్టు గంగారం, పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు బొడ్డు భిక్షపతి, జిల్లా సంయుక్త కార్యదర్శి పెగడ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మురళి, నర్సింలు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయానికి మైక్‌సెట్ బహూకరణ



సదాశివపల్లిలో అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయానికి వెల్మకన్న గ్రామానికి చెందిన బాల అనిల్‌కుమార్ ఆదివారం మెక్సెట్‌ను బహూకరించారు. గ్రామ సర్పంచ్ పాండ్ర శోభ, మాజీ సర్పంచ్‌బోయిని వీరయ్యలతో పాటు, గ్రామ పెద్దలకు రూ. 40 వేల విలువ గల మైక్‌సెట్‌ను అందజేశాడు. అనంతరం గ్రామస్తులు అనిల్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, వెంకటయ్య, శేఖర్‌గౌడ్, నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హామీల అమలులో బీఆర్‌ఎస్ విఫలం

నర్సాపూర్: ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలం చెందారని తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి ఆరోపించారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రధానంగా రైతులకు రుణమాఫీ అమలు చేయకుండా రైతులను మోసం చేసిందని ఆరోపించారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఎక్కడ ఇవ్వలేదని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని విమర్శించారు.

స్వచ్ఛతే లక్ష్యంగా..



పిచ్చి మొక్కలను తొలగిస్తున్న యువత

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యువత 274వ వారం స్వచ్ఛభారత్ చేపట్టారు. ఆదివారం గ్రామంలోని రైతువేదిక పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తచెదారాన్ని తీసేశారు.

కనుల పండువగా బోనాలు

జిల్లా వ్యాప్తంగా బోనాల ఊరేగింపు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో బోనాల పండగ నిర్వహించారు. గోమారంలో బోనాల మహోత్సవంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి గోమారం, పెద్దగొట్టిముక్ల గ్రామాల్లో పాల్గొని బోనం ఎత్తుకున్నారు.

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ జిల్లా విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో కాళికామాతకు బోనాలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరై బోనం మెత్తారు. కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం గౌరవ అధ్యక్షుడు లక్ష్మీకాంతం చారి, బ్రహ్మచారి, పట్టణాధ్యక్షుడు రమేష్‌చారి, జిల్లా అధ్యక్షుడు రవిచారి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలో ఆదివారం ఆషాఢ బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లోని మహంకాళి అమ్మవారికి బోనాలను ఊరేగించారు. అలాగే మండలంలోని కుసంగి గ్రామంలో ఎల్లమ్మకు, కోరంపల్లి గ్రామంలో గ్రామదేవతలకు బోనాల ఊరేగింపు నిర్వహించారు.

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లో ఆదివారం బోనాల పండగను ప్రజలు జరుపుకున్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని వడియారంతో పాటు కర్నాల్‌పల్లి, చిన్నశివునూర్ గ్రామాల్లో బోనాల ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు తిరుమల, సంతోష్‌రెడ్డి, అశోక్, ఉత్సవ కమిటీ సభ్యులు వెంకట్‌గౌడ్ గణేశ్‌యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని ధర్మరాజ్‌పల్లి, జీడిపల్లి, గ్రామాల్లో బోనాలను ఊరేగించారు. ధర్మరాజ్‌పల్లిలో సర్పంచ్ ప్రభావతి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, నాయకులు, జీడిపల్లిలో సర్పంచ్ రేఖమల్లేశ్, ఎంపీటీసీ స్వర్ణలత ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని గడిపెద్దాపూర్ గ్రామంలో బోనాల పండగను జరుపుకున్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని ఫైజాబాద్‌లో గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు.



కౌడిపల్లి(నర్సాపూర్): బోనాలతో భక్తులు

తూప్రాన్: పట్టణంలోని మహంకాళి దేవాలయంలో మహంకాళి ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీఐ శ్రీధర్, ఎస్‌ఐ సురేశ్‌కుమార్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని చందాపూర్ గ్రామంలో నిర్వహించిన దుర్గామాత



శివ్వంపేట(నర్సాపూర్): బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



శివ్వంపేట(నర్సాపూర్): బోనాల ఊరేగింపులో రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ సునీతారెడ్డి

బోనాల ఉత్సవాల్లో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బోనం ఎత్తుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కృష్ణాగౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



టేక్మాల్(మెదక్): కుసంగిలో బోనాల ఊరేగింపు



తూప్రాన్: పూజలు చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫైజాబాద్‌లో..



టేక్మాల్(మెదక్): కోరంపల్లిలో..



రేగోడ్(మెదక్): బోనాలతో భక్తులు



మెదక్ మున్సిపాలిటీ: బోనాలు తీసుకెళ్తున్న భక్తులు



కొల్చారంలో..



తూప్రాన్‌లో..



పోతరాజులతో కలిసి నృత్యం చేస్తున్న తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



రామాయంపేటలోని మహంకాళి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి

ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి

రామాయంపేట(మెదక్): పాడి పంటలతో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం ఆయన కార్యకర్తలతో కలిసి పట్టణంలో కొనసాగుతున్న మహంకాళి ఆలయ వార్షికోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఎమ్మెల్సీని సన్మానించారు. ఆయన వెంట నిజాంపేట జెడ్పీటీసీ పంజా విజయకుమార్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్టి అక్షయ్, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పాండురంగాచారి, డైరెక్టర్లు శ్రీను, రాములు, ఆంజనేయులు, ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, నాయకులు సురేశ్‌నాయక్ పాల్గొన్నారు.

రీసైక్లింగ్‌తో పర్యావరణ పరిరక్షణ



మహిళలతో ట్రస్టు సభ్యులు

చిన్నశంకరంపేట(మెదక్): పాత దుస్తులను రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని అరవి ట్రస్ట్ అధ్యక్షురాలు అరుణ అన్నారు. ఆదివారం మండలంలోని ఖాజాపూర్ ప్రాథమికోన్నత తండా, రామాయపల్లి గ్రామాలలో మహిళలకు పాత దుస్తులు రిసైక్లింగ్ పై శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ముందుకొస్తే తాము అందిస్తున్న శిక్షణ ద్వారా ఉపాధి పొందవచ్చని తెలిపారు. మరోవైపు పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన వారిమైతామన్నారు. పదో తరగతిలో మండల్ టాపర్‌గా నిలిచిన ఖాజాపూర్ తండాకు చెందిన విద్యార్థిని ధనావత్ రజిత ఉన్నత విద్యకు అవసరమైన సహకారాన్ని అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అరవి ట్రస్ట్ వ్యవస్థాపకులు వల్లభనేని గోపీచంద్, సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు డి. శివ, మహేశ్, భాను, సాయి గౌడ్, స్వరూప, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలపై అవగాహన సదస్సు



ఆర్టీసీ సేవలను వివరిస్తున్న విలేజ్ బస్ ఆఫీసర్

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని జంగరాయి గ్రామంలో ఆర్టీసీ సేవలపై విలేజ్ బస్ ఆఫీసర్ మంగ ప్రసన్నకుమార్ అవగాహన కల్పించారు. ఆదివారం గ్రామంలో ఆర్టీసీ అందిస్తున్న బస్సులను ప్రైవేట్ వ్యక్తులకన్న తక్కువ రుసుంతో అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కల్పిస్తున్న సేవల ద్వారా డబ్బులు ఆదా చేసుకోవడంతో పాటు సురక్షిత ప్రయాణం చేయవచ్చని కోరారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు బందెల ప్రభాకర్, గోపాల్ రెడ్డి, వడ్ల శ్రీనివాస్, లక్ష్మీపతి, సిద్ధిరెడ్డి, బాగారెడ్డి పాల్గొన్నారు.

దళితబంధు అందరికీ ఇవ్వాలి



సంతకాలు తీసుకుంటున్న దృశ్యం

టేక్మాల్(మెదక్): గ్రామంలో ఉన్న దళితులందరికి దళితబంధు ఇవ్వాలని మండలంలోని సాలోజిపల్లి గ్రామస్తులు కోరారు. ఆదివారం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. దళితబంధు జాబితాల్లో అవకతవకలు జరుగుతున్నాయని, ఇస్తే అర్హులైన వారందరికి ఇవ్వాలని లేని పక్షంలో గ్రామానికే దళిబంధు వద్దని ఏకగ్రీవ తీర్మానం చేశామని తెలిపారు. దళితబంధు అందరికి అందేలా చూడాలని సంతకాలు సేకరించారు.

ఆలయాల్లో ఆషాఢం సందడి



కౌడిపల్లి(నర్సాపూర్): శాకంబరీగా తునికి నల్ల పోచమ్మ



చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరీ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరీ అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని, మొక్కులు సమర్పించుకున్నారని ఆలయ అర్చకులు ప్రభాకరశర్మ తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేసి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశామన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్ల పోచమ్మ దేవిని శాకంబరీదేవిగా అలంకరించారు. ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, చైర్మన్ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శివప్ప, రాజేశ్‌లు అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనానికి పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు వెంకట్‌రెడ్డి, ధర్మకర్తలు పాల్గొన్నారు.



నర్సాపూర్ రూరల్: మల్లికార్జున స్వామి ఆలయంలో..

నర్సాపూర్ రూరల్: మండలంలోని గొల్లపల్లిలో వెలిసిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ ఫౌండర్ వల్దాస్ మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు హరిప్రసాద్ శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ చైర్మన్ రోహిత్ రామాయంపేటలోని మహంకాళి ఆలయ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయకమిటీ ప్రతినిధులు సన్మానించారు. ఆయనవెంట బీఆర్‌ఎస్ నాయకులు, సోషల్ సర్వీసెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న యాదగిరి

చేగుంట(తూప్రాన్): ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా హైదరాబాదలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి అన్నారు. చేగుంటలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు రెండో వారంలో హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేసేందుకు మాదిగ ఉపకులాల నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు తరలి రావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా పని చేయాలని కోరారు. సమావేశంలో మహిళా నాయకురాలు శ్యామల, బాల పోచయ్య, నాగభూషణం, రమేశ్, అవీన్, విష్ణు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **నేడు బగలాముఖీ ఆలయంలో మహాపూజ**

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ ఆలయంలో సోమవారం అవావాస్య సందర్భంగా మహాపూజ నిర్వహిస్తున్నట్లు ఆలయ పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ తెలిపారు.

◆ **నేడు గోమారంలో ఫలహార బండి ఊరేగింపు**

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని గోమారం గ్రామంలో సోమవారం సాయంత్రం ఫలహార బండి ఊరేగింపు నిర్వహించనున్నారు. ఆషాడమాసం బోనాల ఉత్సవాల్లో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఆమె నివాసం నుంచి ఫలహారం బండి ఊరేగించనున్నారు. అందుకు సంబంధించి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొననున్నారు.

◆ **నేతలతో మాజీ ఎమ్మెల్యే**

రామాయంపేట(మెదక్): సీఎల్‌పీ నాయకుడు బట్టి విక్రమార్కతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీకో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆదివారం కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి కలిశారు. ఈ మేరకు ఇద్దరిని హైదరాబాద్‌లోని వారి నివాసాల్లో కలిసినట్లు మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. విజయవంతంగా పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా బట్టిని ప్రశంసించినట్లు శశిధర్‌రెడ్డి పేర్కొన్నారు.

◆ **కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె**

కొల్చారం(నర్సాపూర్): డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మండల కేంద్రంలో ఆదివారం 11వ రోజు కొనసాగింది. పనికి తగ్గ వేతనం అందించాలంటూ పంచాయతీ కార్మికులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

◆ **పేదల పక్షాన కాంగ్రెస్**

మనోహరాబాద్(తూప్రాన్): పేదల పక్షాన కాంగ్రెస్ ఉంటుందని, నిరంతరం ప్రజల కోసం పోరాడుతున్నదని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో గజ్వేల్ ఆత్మగౌరవ యాత్రలో భాగంగా రంగాయపల్లి, కోనాయపల్లి(పీటీ), దండుపల్లి, ధర్మరాజ్‌పల్లి, వెంకటాపూర్ అగ్రహారం గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగాయపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ జెండావిష్కరించారు. కాంగ్రెస్ వచ్చాక అందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు నర్సింహస్వామి, గోపాల్, శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ, ప్రభాకర్‌గౌడ్, నర్సింహ, సంతోష్‌కుమార్, నాగరాజుగౌడ్, భానుయాదవ్, గణేశ్, యాదగిరి తదితరులున్నారు.

◆ **ఆర్థిక సాయం**

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండల కేంద్రానికి చెందిన బాబు రైలు ప్రమాదంలో యాదగిరి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి స్పందించి ఆర్థిక సాయం ప్రకటించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, రాజిరెడ్డి అందించిన బియ్యం, నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి, ఉప సర్పంచ్ నాగరాజు, భూస్వామి పాల్గొన్నారు.

◆ **విరాళం**

శివ్వంపేట(నర్సాపూర్): ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండలంలోని గోమారం గ్రామంలో కొలువైన వీరాంజనేయస్వామి ఆలయంలో నవగ్రహాల ప్రతిష్ఠకు జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా ఆదివారం రూ.50 వేల విరాళం ఆలయ అర్చకుడు అయోధ్య రామశర్మకు అందజేశారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందజేయడం పై సర్పంచ్ లావణ్యారెడ్డి, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

◆ **రోడ్డు పనులు ప్రారంభం**

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని బహిరన్ దిబ్బ గ్రామంలో ఆదివారం ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద రూ: 20 లక్షలతో సీసీ రోడ్డును ప్రభుత్వం మంజూరు చేయగా, పనులు ప్రారంభించారు. స్థానిక బీసీ కాలనీలో ఉప సర్పంచ్ నర్సప్ప, వార్డు మెంబర్ సుశీల సీసీ పనులకు పూజలు నిర్వహించారు. ఎస్‌డీఎఫ్ కింద మరో రూ.10 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని సర్పంచ్ లచ్చమ్మ చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రభు, దుర్గయ్య, నర్సింలు పాల్గొన్నారు.